## దుర్మార్గమైన ప్రభుత్వం గాలిలో కలిసిపోయే రోజులు దగ్గరపడ్డాయి


టీడీపీ నేతలను అరెస్టు చేస్తున్న పోలీసులు

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడుని అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు పిలుపునివ్వగా అందులో భాగంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో కూడా కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం ఆర్టిసి బస్టాండ్‌లో బంద్ పాటించాలని నిరసన తెలియజేయగా పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి తరలించడం జరిగింది. పట్టణంలో వ్యాపార వాణిజ్య సముదాయాలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొంటున్నాయి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మంజునాథస్వామి వేడుకలు


స్వామిని దర్శించుకుంటున్న భక్తాదులు, స్వామిని ఊరేగిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

బెలుగుప్ప మండలకేంద్రంలో సోమవారం ఘనంగా శ్రీ మంజునాథ స్వామి దేవాలయంలో మంజునాథస్వామికి భక్తులు అధిక సంఖ్యలో పూజలు నిర్వహించి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఉదయం 6 గంటల నుంచి ప్రారంభం కావడంతో స్వామిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. వచ్చిన భక్తాదులకు తీర్థప్రసాదాలు అందిస్తూ అన్నదాన కార్యక్రమం కూడా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. అందులో భాగంగా ఆ దేవాలయంకు వచ్చిన భక్తులంతా దేవాలయానికి విరాళాలు కూడా అందజేశారు. అనంతరం సాయంత్రం భక్త జనంతో స్వామివారిని ఊరేగింపు నిర్వహించారు.

## ఘనంగా బసవేశ్వర స్వామి దేవాలయం ప్రారంభం

- స్వామికి రెండు రోజులు హోమాలు, ఘనంగా పూజలు


స్వామికి పూజలు చేస్తున్న దృశ్యం, శాస్త్రులను సన్మానించిన గ్రామస్తులు

అగళి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళిలో బసవేశ్వరస్వామి దేవాలయ ప్రారంభం ఘనంగా జరిగింది. రెండు రోజులపాటు స్వామికి హోమాలు, పూజలను పండితులు ఘనంగా నిర్వహించారు. రఘునాథశాస్త్రి, సుబ్రహ్మణ్యశాస్త్రి, నారాయణ శాస్త్రి, సీతారామ శాస్త్రి, వైభవ్ శాస్త్రిల ఆధ్వర్యంలో మొదటి రోజు గంగపూజ గణపతిపూజ, వృత్తికరణ, ధారణ, మహాస్థాపన, కలశస్థాపన, నవగ్రహ ఆరాధన, వాస్తు హోమం, అఘోరాస్త్ర హోమం, రుద్రపారాయణం మొదటి రోజు నిర్వహించగా, రెండవ రోజు తెల్లవారు జామునుంచే హోమాది కార్యక్రమాలను దేవాలయంలో ప్రారంభించారు. రఘునాథశాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి, వైభవ్ శాస్త్రిల ఆధ్వర్యంలో రెండవ రోజు సైతం అఘోర రుద్ర హోమం, దుర్గాహోమం, పుణ్యాఆహుతి, ధనుర్దర్శన, రక్తాన్న దర్శన, రుద్రసూక్త పారాయణం, మహానీరాజనతదితర పూజలను తెల్లవారు జామునుంచి ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా మృత్యుంజయ హోమాన్ని స్వాములు జరిపారు. రెండు రోజులపాటు దేవాలయ ప్రాంగణాన్ని నందీశ్వరస్వామి మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ముందుగా శంకరేశ్వరస్వామికి భక్తులు, గ్రామస్తులు పూజలు జరపగా అనంతరం బసవేశ్వరస్వామికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరణం ప్రకాష్ దేవతా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ మండలి వారు పెద్ద ఎత్తున భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. హోమాలు పూజలు ఎందుకు చేస్తున్నామన్న విషయాన్ని శాస్త్రులు కూలంకుశంగా భక్తులకు వివరించారు.

## గవర్నర్ చేతుల మీదుగా డాక్టరెట్


డాక్టరేట్ పట్టా గవర్నర్ చేతుల మీదుగా పొందుతున్న దృశ్యం

అమరాపురం,సెప్టెంబర్ 11,ప్రభాతవార్త

మండల పరిధిలోని తమదేపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ జడ్జి కె.శివకుమార్ విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ నందు లా శాస్త్రం నందు పీహెచ్‌డి చేసి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను పొందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అమరాపురం మండలం లోని తమ్మదేసల్లి గ్రామంలెని కుటుంబ సభ్యులు నరసింహమూర్తి, బాలకృష్ణ,నాయకులు నాగోనిపల్లి మంజునాథ్, తిప్పేస్వామి,తమ్మదేపల్లి గ్రామ ప్రజలు ఆయనకు అభినందనలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు


ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి

అగళి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని వడగుంటనపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదంలో సోమవారం సాయంత్రం కావలప్ప(55) తీవ్ర రక్తగాయాలు అయ్యాయి. తలకు బలమైన గాయాలు అవడంతో అతను స్పృహ కోల్పోయాడు. లారీ ద్విచక్ర వాహనంకు తగిలించడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. చావు బ్రతుకుల మధ్య ఉన్న వ్యక్తిని చికిత్స కోసం కర్ణాటక రాష్ట్రం శిర ఆసుపత్రికి అక్కడి నుంచి తుమకూరు ఆసుపత్రికి తరలించినట్లు పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## మండలంలో పాక్షికంగా బంద్

బెలుగుప్ప, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు పాక్షికంగా బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు బిసి కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రిచంద్రబాబు జైలుకు వెల్లడం వల్ల బంద్‌నిర్వహిస్తున్నామని, హోటళ్లు, బస్సులు, షాపులు బంద్ నిర్వహించి రోడ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండలనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టు ప్రజాస్వామ్యంకు గొడ్డలిపెట్టు

- రాష్ట్రంలో నియంత పాలన - దొంగలే దొంగన్న చందం
- అరచేత్తో చంద్రుణ్ణి ఆపలేరు - ప్రజాస్వామ్యం అపహాశ్యం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా కన్వీనర్ హనుమంతరెడ్డి

డి.హిరేహాళ్ సెప్టెంబరు 11 ప్రభాతవార్త

తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుతో రాష్ట్ర సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తన నియంత పోకడలను నిరూపించుకున్నారని తెదేపా మండల కన్వీనర్ ఉడాల హనుమంతరెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని శిలింగతాత తెదేపా నాయకులతో కలసి ఏర్పాటుచేసిన విలేరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేర పూరితమైన కుట్రకు సిఎం తెరలేపారని ఇది ఎంతో కాలం సాగదని కుచిత రాజకీయాలకు తెరపడే రోజులు ఎంతో దూరం లేవని వైకాపాకు ప్రజలు తగిన బుణపాటం చెబుతారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 40 ఏళ్ళ రాజకీ చరిత్ర కలిగిన వ్యక్తి 14 సంవత్సరాలు ఎలాంటి నేరచరిత్ర సిఎంగా పాలనందించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలాకిన వ్యక్తి అరెస్టును నేడు దేశంలోని మేదావులందరు ఖడింస్తున్నారని ఇది కాదా ఆయన ఘనచరిత్రకు నిదర్శనమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో తెదేపా నాయకులుల వైస్ ఆంజనేయులు, శిరి, తెదేపా మాజీ మండల కన్వీనర్ మాకాశి వెంకటేశులు, శెట్టి, కనిగిరి వన్నూరుస్వామి, బీటీఆర్, బించి బసప్ప, దేవా, మోహన్, బసవరాజు, గోవిందరెడ్డి, కొల్లారప్ప, శంకరప్ప, శిద్ధ పాల్గొన్నారు.

## సాగునీరు అందక బీటలుగా మారుతున్న వరి మాగాని

- నీరు అందించడంలో విఫలమైన అధికారులు
- వరణుడు సైతం కరునించడంలేదు

బొమ్మనహాల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త


సాగు నీరు అందక వరిమాగానికి బీటలు వారిన దృశ్యం

మండల పరిధిలోని హెచ్ఎల్‌సి ప్రధాన ఆయకట్టు కింద సాగునీరు అందక వరి మాగాని బీటలు వారిందని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హెచ్ఎల్‌సి ఆయకట్టుకింద 14వేల ఎకరాల సాగు భూమి ఉండగా, అందులో ఆరుతడి మాగాని భూములకు హెచ్ఎల్‌సి అధికారులు సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా డిస్ట్రిబ్యూటర్లకు నీటికేటాయింపులు లేకపోవడం, పంట పండించే రైతులకు పెట్టుబడులు పెట్టి నాట్లువేసి, రసాయనిక ఎరువులు వేసే సమయంలో సాగునీరు అందక, కనీసం వరణుడైనా కరునిస్తాడంటే వరణుడు సైతం మాపై కరునించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రావణమాసం నాలుగు వారాలలో వరణుడు కరునిస్తాడని, ఎదురు చూసిన రైతులకు నిరాశ మిగిలింది. ఆయకట్టుకు నీరు అందక ఒకవైపు ఆవేదన వ్యక్తం చేస్తుంటే హెచ్ఎల్‌సి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు మాకేం సంబంధం లే దన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ సారి హెచ్ఎల్‌సి ప్రధాన కాలువకు మూడు సార్లు గండి పడటం రైతుల దురదృష్టమని వారు అన్నారు. అధికారుల తీరుపై ప్రజలు నిర్మొహమాటంగా విమర్శలు చేస్తున్నారు. ఉన్నవారికే నీరు లేనివారికి మట్టి అన్న రీతిలో ఉందని రైతులు అంటున్నారు. ఇకనైనా హెచ్ఎల్‌సి అధికారులు స్పందించి రైతులకు సాగునీరు అందించాలని కోరుతున్నారు.

## పోలీసుల జోక్యంతో టిడిపి నేతల బంద్ విఫలం


టిడిపి నేతలను పోలీసులు నిర్బంధం చేసిన దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి నేత నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు గుత్తి పరిధిలో సోమవారం ఆ పార్టీ కార్యకర్తలు చేపట్టిన బంద్‌ను పోలీసులు భగ్నం చేశారు. సిఐ వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోలీసులు ఆ పార్టీ నేతలను ఉదయం 6 గంటల నుండే పోలీసుస్టేషన్‌కు తరలించారు. సిపిఐ, జనసేన పార్టీ నాయకుల పూచికత్తు తీసుకున్నారు. ఆర్టీసి బస్టాడ్ వద్ద బస్సులను నిలువరించేందుకు ప్రయత్నించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడుయాదవ్‌తో పాటు పలువురు నాయకులను స్టేషన్‌కు తరలించారు. వారు ధర్నాకు ఉపక్రమించగా పెద్ద సంఖ్యలో పోలీసులు వారిని వాహనాల్లో తరలించారు. అదేవిధంగా టిడిపి మండల కన్వీనర్ బద్రివలి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి అబ్దుల్‌జిలాన్, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి దిల్‌కాశీనా, ఎస్‌టి సెల్ రాష్ట్ర కార్యదర్శి కోనేటి గోవిందు, టౌన్‌బ్యాంకు ఉపాధ్యక్షులు కృష్ణ, క్లస్టర్ కన్వీనర్ శ్రీకాంత్‌చౌదరి, సర్పంచు భరత్, మాజీ సర్పంచు శ్రీనివాసులు, తెలుగుయువత కన్వీనర్ సుధాకర్ నాయుడు, బోర్‌వెల్ నాగరాజు, మాజీ పట్టణ కన్వీనర్లు నరేంద్రచౌదరి, కోనంకి కృష్ణ, మండల కన్వీనర్ మహ్మద్‌అలి, శివుడు, ఎస్ఎం బాష, పురుషోత్తంలతో పాటు 40 మందిని అరెస్ట్ చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. అదేవిధంగా సిపిఐ సహాయ కార్యదర్శి మాబును అరెస్ట్ చేశారు. ప్రజాసామ్యంగా నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికి పోలీసులు తమను అరెస్ట్ చేయడం అమానుషమని టిడిపి నాయకులు విమర్శించారు. రాష్ట్రంలో అరాచకపాలన కొనసాగుతోందని వారు ఆరోపించారు. తదుపరి వారిని పూచికత్తుపై విడుదల చేశారు.

## పట్టణంలో బంద్ ప్రశాంతం

గుంతకల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ఈ రోజు తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర బంద్‌లో భాగంగా గుంతకల్లు పట్టణంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బండారు ఆనంద్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించడం జరిగింది.





## టీడీపీ రాష్ట్ర బంద్‌కు ప్రజల మద్దతు కరువైంది..!

-చట్ట ప్రకారమే చంద్రబాబును సీఐడీ అరెస్టు చేసింది

-విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త


విలేఖరులతో మాట్లాడుతున్న వై.విశ్వేశ్వరరెడ్డి

నారా చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ చేపట్టిన రాష్ట్ర బంద్‌కు ప్రజల మద్దతు కరువైందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం ఆయన వజ్రకరూరు మండల కేంద్రంలో విలేఖరులతో మాట్లాడారు. చంద్రబాబు దేశంలోనే అతిపెద్ద అవినీతిపరుడని టీడీపీ బంద్‌కు ప్రజల మద్దతు కరువైందంటే రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు ప్రజలు మద్దతిస్తున్నట్లుగా గుర్తించాలన్నారు. జగన్ ప్రభుత్వం చాలా ధైర్యంగా నిర్ణయం తీసుకున్నట్లు ప్రజలు భావిస్తున్నారన్నారు. చంద్రబాబు అవినీతిలో కూరుకుపోయాడని ఆయనపై కక్ష సాధించాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో వందల కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని రాష్ట్ర సీఐడీ అధికారులు చట్ట ప్రకారమే చంద్రబాబును అరెస్టుచేసి జైలుకు పంపారన్నారు. న్యాయస్థానంలో సుదీర్ఘ వాదనలు విన్న తరువాత ప్రాథమిక సాక్ష్యాలు ఉన్నాయని భావించి పారదర్శకంగా ఏసీబీ కోర్టు రిమాండ్ విధించిందన్నారు. ఒకవైపు అన్ని సాక్షాలు ఉన్నాయని కోర్టు రిమాండ్‌కు విధిస్తే దానిపై టీడీపీ బంద్‌కు పిలుపునివ్వడం సిగ్గు చేటన్నారు. చంద్రబాబు అరెస్టుతో దేశానికేదో జరుగరాని నష్టం జరిగిపోయినట్లు టీడీపీ అనుకూల మీడియా వ్యవహరిస్తోందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు వెంకటరెడ్డి, వీరన్న, ఉస్మాన్, రామకృష్ణ, తేజేశ్వరరెడ్డి, అమర్నాధ్, క్రిష్ణ, భీమప్ప, వీరా, రఘుపతి, రామాంజినేయులు, కిష్టప్ప, గోవర్ధన్ పాల్గొన్నారు.

## టీడీపీ బంద్‌కు అడుగడుగునా అడ్డంకులు..!

-ఎక్కడి వారిని అక్కడే అరెస్టు చేసిన పోలీసులు -బంద్‌లో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు


బంద్‌లో భాగంగా ఆందోళన నిర్వహిస్తున్న టీడీపీ, జనసేన నాయకులు

ఉరవకొండ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త


ఆందోళనకారులను అరెస్టు చేస్తున్న పోలీసుల

టీడీపీ అధినేత నారా చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆ పార్టీ ఇచ్చిన బంద్‌కు పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. సోమవారం తెల్లవారుజాము నుండే పార్టీకు చెందిన పలువురు ముఖ్య నాయకులను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు బంద్ చేయించడానికి వివిధ ప్రధాన కూడళ్లలో రోడ్లపైకి వచ్చిన నాయకులు, కార్యకర్తలను ఎక్కడిక్కడ అడ్డుకొని అరెస్టుచేసి పోలీస్ స్టేషన్‌కు తరలించగా ఉద్రిక్తత నెలకొంది. తెల్లవారు జాము నుండి ఉదయం 12 గంటల వరకు బంద్ సంపూర్ణంగానే జరిగినా నాయకుల అరెస్టుతో ఆ తరువాత ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగించగా దుకాణాలు సైతం తెరుచుకున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల్లోనూ కార్యకలాపాలు కొన సాగగా, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు మూతబడ్డాయి. టీడీపీ శ్రేణులు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి, కణేకల్లు, క్రాస్, కవిత సర్కిల్ తదితర ప్రాంతాల్లో బైటాయించి వైసీపీ ప్రభుత్వానికి, జగన్‌కు వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. నింబగల్లులో టీడీపీ శ్రేణులు బస్సులను అడ్డుకోవడంతో ట్రాఫిక్ స్తంభించగా పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనకారులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రేగటి నాగరాజు, దేవినేని పురుషోత్తం, ఎన్.విజయ భాస్కర్, నూతేటి వెంకటేష్, మాదినేని రామాంజినేయులు, వి.సుంకరత్నమ్మ, మోపిడి గోవిందు, నెట్టం రాంబాబు, ప్యారం కేశవానంద, నర్రా కేశన్న, యర్రగుంట్ల వెంకటేష్, చాబాల ఎర్రిస్వామి, సుభాష్ చంద్రబోస్, పి.రాజేష్, ఇంద్రావతి ఓబులేసు, పాల గోవిందు, బి.సుంకన్న, యం.రామాంజినేయులు, ఈడిగ వేణుగౌడ్, ప్యారం భరత్, ఖలంధర్, శంకర సుదర్శన్, నిమ్మల ప్రసాద్, తాజుద్దీన్, అల్లాబకాష్, ఖాధర్‌బాషా, నూర్, రంహతుల్లా, సిద్దప్ప, శివకుమార్, రామకృష్ణ, సుధాకర్, పెద్దన్న, సన్నా, గోపాల్, మణిచౌదరి, నూర్‌బాషా, జనసేన పార్టీ నాయకులు గౌతమ్‌కుమార్, చంద్రశేఖర్, గోపాల్, దేవేంద్ర, రాజేష్, రమేష్, తిలక్, మని కుమార్, భోగేష్, భూపేష్, భార్గవ, లోకేష్, సాయి, రాజు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా యుపీఎస్ సీఐ వి.హరినాధ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

## పెన్నహోబిళంలో వైభవంగా ఉట్లోత్సవం

-శ్రీ క్రిష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహణ

-నేడు ఆమిద్యాల గ్రామంలో ఉట్లోత్సవం


ఉట్లమాను ఎక్కుతున్న భక్తులు

ఉరవకొండ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం శ్రావణ బహుళ ద్వాదశి సోమవారం సాయంత్రం ఉట్లోత్సవం వైభవంగా జరిగింది. శ్రీక్రిష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఉట్లోత్సవంలో భక్తులు పాల్గొన్నారు. మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలోని పెన్నోబళేసుని ఆలయంలో భద్రపరిచిన శ్రీవారి ఉత్సవ మూర్తులను ఉదయం ఆలయానికి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మినరసి ంహస్వామి మూలవిరాట్‌కు అభిషేకాల అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ఆకుపూజ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ ప్రధాన ఆలయం నుండి ఉత్సవమూర్తులను ప్రధాన గోపురం గుండా ఉట్లమాను వరకు ఊరేగింపు నిర్వహించారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వివిధ గ్రామాలకు చెందిన పలువురు భక్తులు స్నానాలు ఆచరించి ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహించిన అనంతరం ఉట్లమాను ఎక్కి ఉట్టి కొట్టారు. కాగా మంగళవారం సాయంత్రం ఆమిద్యాల గ్రామంలో ఉట్లోత్సవం కొనసాగనుంది.

## హిందూ, ముస్లీంల సమైఖ్యతా చిహ్నం బీబీ జైనబ్బీ దర్గా

-సర్వాంగ సుందరంగా ముస్తాబైన అమ్మవారి దర్గా -రేపు 'గంధం', 14న 'ఉరుసు', 15న 'జియారత్'


బీబీ జైనబ్బీ దర్గా


బీబీ జైనబ్బీ అమ్మవారి సమాధి

ఉరవకొండ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

హిందూ ముస్లీంల మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న ఉరవకొండ పట్టణంలో వెలసిన పాక్‌దామన్ హజ్రత్ సయ్యదున్నిసా బీబీ జైనబ్బీ రహంతుల్లా అలైహివారి దర్గా ఉరుసు ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. భారతదేశం వివిధ రకాల మతాలు, జాతులు అనే రంగు రంగుల పుష్పాలు కలిగిన ఒక నందనవనం అంటూ వర్ణించిన ఓ కవి పలుకులను నిజం చేసేలా పూలలో రంగులు, సువాసనలు వేరైనా భగవంతుణ్ణి చేరడానికి వివిధ మతాలు ప్రభోదించే మార్గాలు వేరైనా గమ్యం ఒక్కటేనని నిరూపిస్తున్న అమ్మవారి దర్గా ఉరుసు ఉత్సవాలు ఈనెల 13వ తేదిన 'గంధం' ఊరేగింపుతో ప్రారంభం కానుండగా బుధవారం సాయంత్రం కీ॥శే॥అల్లపరెడ్డి ఇంటి నుండి గంధం ఊరేగింపు బయలుదేరి కీ॥శే॥టి.హుసేన్‌పీరా ఇంటివద్ద చేప దేవుడి గుడి నుండి పట్టణ వీధుల గుండా దర్గా చేరనుంది. 14న గురువారం 'ఉరుసు' కార్యక్రమం జరుగనుండగా పామిడి బాషసాబ్ అంగడి నుండి షంషేరు శుభ్రపరిచి రాయదుర్గం బుడెన్‌సాబ్ ఇంటి నుండి రాత్రి 12 గంటలకు షంషేరు పురవీధుల గుండా దర్గాకు చేరుతుంది. 15న తేదిన శుక్రవారం జియారత్ సందర్భంగా స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయం నుండి అమ్మవారికి సమర్పించేందుకుగాను చాదర్ ఊరేగింపు, రాత్రి జియారత్ ముగింపు జరుగనుంది. ఉరుసు, జియారత్ రోజుల్లో రాత్రి దర్గా ఆవరణంలో గొప్ప ఖవ్వాలి పోటీలు జరుగుతాయని ఆ రెండు రోజుల్లో మధ్యాన్నం, రాత్రి అన్నదాన కార్యక్రమం ఉంటుందని దర్గా కమిటీ అధ్యక్షులు హోతూరు బాషా, కార్యదర్శి జి.యం.ఎస్.షాకీర్, ఉపాధ్యక్షులు బ్యాళ్ల ప్రసాద్, సహాయ కార్యదర్శి తాషా ఖాధర్‌బాషా, గంగవరం శర్మాస్, అసోసియేట్ ప్రసిడెంట్ వడ్ల సలీమ్, కోశాధికారి జండా జిలాన్‌బాషా, సహాయ కోశాధికారి బేల్దార్ శర్మాస్, టీమ్ మేనేజర్ ప్రతాప్‌రెడ్డి, గౌరవ సలహా సభ్యులు పామిడి జాకీర్, అయ్యార్ దాదు, జి.వన్నూరుసాబ్, డైరెక్టర్లు అయ్యార్ బాబా, జి.నబీరసూల్, సి.ప్రభాకర్, తాజుద్దీన్, కె.యూసుఫ్, యస్.సాయిక్రిష్ణ, బి.వేమన్న, ముల్లా జిలాన్, సిలార్ శర్మాస్ వలి, డి.షంషుద్దీన్, యం.అన్వర్, ఎ.ఆసీఫ్, జి.షేక్షావలి, కె.మహేష్, జి.నూర్‌మహమ్మద్, తేజ తెలిపారు. దర్గా నూతన పాలకవర్గం దర్గా గుంబజ్‌పై కలశ ప్రతిష్టాపన, దర్గా ఆవరణంలో అక్షయ పాత్రలను ఏర్పాటు చేయడం విశేషంగా చెప్పాలి.

## వైఎస్సార్ బీమా తక్షణ సాయం పంపిణీ


వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందిస్తున్న ఉప సర్పంచ్

ఉరవకొండ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

పట్టణంలోని 5వ వార్డు కోట వీధిలో నివాసముంటున్న చాకలి రామాంజినేయులు ఈనెల 9వ తేదీన శనివారం గుండెపోటుతో మృతి చెందగా నామినీగావున్న అతని తల్లి నాగమ్మకు వైఎస్సార్ బీమా తక్షణ సాయం 10వేల రూపాయలను సోమవారం మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ జి.వన్నప్ప పంపిణీ అందజేశారు. ఈ సందర్భంగా జి.వన్నప్ప మాట్లాడుతూ నిబంధనల మేరకు త్వరలోనే మిగిలిన బీమా మోత్తం బ్యాంకు ఖాతాలో జమ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జానకి, పంచాయతీ కార్యదర్శి ఎ.వి.రమణకుమార్, సచివాలయ-1 వెల్ఫేర్ అసిస్టెంట్ రామేశ్వరి, వాలంటీర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పాక్షికంగా తెదేపా బంద్


బస్సుకు అడ్డంగా కూర్చోని బంద్ నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 11 ప్రభాతవార్త,

తెదేపా అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా తెదేపా అదిష్టానం రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో యస్ కొండాపురంలో తెదేపా మండల క్లస్టర్ 01 ఇన్‌ఛార్జ్ అంకే ఓబుళేసు అధ్వర్యంలో బస్సును అడ్డుకొని ధర్నా నిర్వహించారు అనంతరం బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో మండల తెదేపా కార్యకర్తలతో కలిసి బంద్ నిర్వహించారు మండలంలో తెదేపా బంద్ పాక్షికంగా సాగింది.

## ఫ్యామిలీ ఫీజీషియన్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 11 ప్రభాతవార్త,

మండలంలోని ప్రాథమిక అరోగ్యకేంద్రం పరిధిలోని గొంచిరెడ్డిపల్లిలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రాజేష్‌కుమార్ నడవలేని పరిస్థితిలోవున్న వృద్ధిగ్రస్తుల ఇంటిదగ్గరకువెళ్ళి వారికి బీపి,షుగర్,హెల్త్ చకప్ నిర్వహించి వారికి అవసరమైన వైద్యం అందించారు. అనంతరం అంగన్‌వాడి కేంద్రంలోని పిల్లలకు హెల్త్ చెకప్ చేసిన అనంతరం అంగన్‌వాడి కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారంను పరిశీలించి రికార్డులను పరిశీలించారు.


అంగన్‌వాడి కేంద్రంను తనికీ చేస్తున్నదృశ్యం

## స్టే తెచ్చారని గవిమఠం భూమి వేలం అర్ధాంతరంగా వాయిదా..!

-కోర్టులో అప్పీలుకు వెళుతున్నామన్న సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ

ఉరవకొండ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

భూమిని ప్రస్తుతం సాగు చేసుకొంటున్న సాగుదారులు స్టే తెచ్చారని దీంతో బహిరంగ వేలంను వాయిదా వేస్తున్నట్లు ఉరవకొండ గవిమఠం దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ తెలిపారు. కర్నాటక రాష్ట్రం బళ్లారి తాలుకా చేళ్లగుర్కి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 114 బి.ఎలోని 19.05 ఎకరాల మెట్ట భూమిలో 4.48 ఎకరాల భూమిను 3 సంవత్సరాలు కౌలుకు ఇవ్వడానికిగాను దేవాదాయశాఖ అధికారులు సోమవారం బహిరంగ వేలం నిర్వహించతలపెట్టిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే సదరు భూమిని సాగు చేసుకొంటున్న మం.మంజునాథ్‌తో పాటు ఆయన సోదరుడు, సోదరిమణులు రుషేంద్ర, శశికళ, జ్ఞానేశ్వరిలు బళ్లారిలోని జేఎంఎఫ్‌సీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జీ కోర్టులో దావావేసి వేలం వేయకుండా స్టే ఆర్డర్ తెచ్చారని సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ విలేఖరులకు తెలిపారు. 8న స్టే వచ్చిందని ఆ ఆర్డర్ తమకు ఆన్‌లైన్ ద్వారా అందిందని దీంతో వేలం వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు. ఈ విషయమై తాము అప్పీలుకు వెళుతున్నామని ఆపై కోర్టు ఉత్తర్వులు వెలువడిన తరువాత ఎప్పుడు వేలం నిర్వహించేది ప్రకటిస్తామని తెలిపారు.

# ఓడీసీలో బంద్ ప్రశాంతం

## - నాయకులను ఎక్కడికక్కడే అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సిఎం చంద్రబాబునాయుడు అరెస్ట్ నేపథ్యంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు రాష్ట్ర బంద్‌కు పిలుపు నివ్వడంతో సోమవారం ఓడీచెరువు మండలంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, టిఎన్‌టి యుసి నిజాం, మైనార్టీ సెల్ నాయకులు ఆరీఫ్, సర్పంచ్ శంకర్‌రెడ్డితో పాటు తెదేపా శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని దుకాణాలను బంద్ చేయించారు. మండలం కే ంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను బంద్ చేయించారు. బంద్‌లో పాల్గొన్న నాయకులను ఎస్సై గోపి ఆధ్వర్యంలో ఎక్కడికక్కడే అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ముందస్తుగా ఎస్సీ సెల్ కార్యదర్శి బడిశం రామాంజినేయులు, మాజీ సర్పంచ్ షఫీ, తెలుగుయువత ఓబుళరెడ్డి తదితర నాయకులను ఎస్సై గోపి, ఎఎస్సై రమణారెడ్డిలు అరెస్ట్ చేసి స్టేష న్‌కు తరలించారు. ఈ సంద ర్భంగా నాయకులు చంద్రబాబు అరెస్ట్‌కు నిర సనగా పోలీస్‌స్టే షన్‌లో ఆందో ళనా కార్యక్రమం చేపట్టారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వా మికం అన్నారు. కేవలం కక్ష్య సాధింపు చర్యగా వారు అభి వర్ణించారు. అరెస్ట్ చేసిన నా యకులను సాయం త్రం వారి సొంత పూచికత్తుపై ఎస్సై గోపి విడుదల చేశారు. జనసేన మం డల అధ్యక్షులు మేకల ఈశ్వర్, నాయకులు సిసి టివి శంకర్‌తో పాటు నాయ కులు బంద్‌లో పాల్గొన్నారు. కార్య క్రమంలో నాయకులు పార్లమెంట్ రైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహమ్మద్, పార్లమెంట్ తెలు గుయువత జయచంద్రారెడ్డి, కొండే ఈశ్వరయ్య, మైనార్టీ సెల్ నాయకులు తుమ్మల మహబూబ్‌బాష, నాయకులు గంటా శ్రీనివాసులు, కంచి సురేష్, గండికోట ఇర్షాద్, రంగారెడ్డి, మీ సేవ సుధాకర్, అంజిన్‌రెడ్డి, ఆంజనేయులు, నార పరెడ్డి, మల్లికార్జున, నాగరాజు, అబ్లు, ఓబుళపతి తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

# జాతీయ రహదారిపై టిడిపి నాయకులు రస్తారోకో



జాతీయ రహదారిపై నిరసన తెలుపుతున్న టిడిపి శ్రేణులు



ముందస్తు జాగ్రత్తగా నాయకులను స్టేషన్‌కు తరలించిన ఎస్సై, సిబ్బంది

నల్లచెరువు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు రిమాండ్‌కు విధించిన నేపథ్యంలో రా ష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారు. నల్లచెరువు మండల కేంద్రంలోని నిరసనలు జర కుండా స్థానిక ఎస్సై వరలక్ష్మీ ముందస్తు జాగ్రత్తగా మండల టిడిపి కన్వీనర్ రాజశేఖర్, మాజీ ఎంపిపి, మాబు సాహేబ్, బేకరి నాగ రాజు, రాళ్ళపల్లి బాలాజీలను స్టేషన్‌కు తరలించడం జరిగిం ది. అనంతరం మిగిలిన టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు నల్లచెరువు స్థానిక బస్టాండ్ కూడలిలోని 42వ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు.

ప్రభుత్వానికి వ్యతిరేఖంగా సియం డౌన్ డౌన్ అని, ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం అని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఎస్సై వరలక్ష్మీ తన సిబ్బందితో నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లో కూడా నిరసన వ్యక్తం చేశా రు. సాయంత్రం వరకు సొంత పూచికత్తుపై వదిలే శారు. నిరసన కార్యక్ర మంలో మాజీ జెడ్పిటిసి నాగభూ షణ నాయుడు, మార్కెట్ యార్డ్ చైర్మెన్ అశ్వర్థనాయుడు, తల మలపల్లి సర్పంచ్ హర్ష వర్ధ న్‌నాయుడు, మాజీ సర్పంచ్ వెంకటరమణ, ఆనంద్, ఎద్దుల అంజినప్ప, రమేష్ నాయుడు, గుత్తా ప్రసాద్‌నాయుడు, సతీష్ కు మార్, కిరణ్, అల్లాబక్షు, దేవళం వేణు, షాను, మల్లికా ర్జున, వేణుగోపాల్, తిరుపాల్, ప్రభాకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్‌పై ధర్నా



తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న టిడిపి నాయకులు



రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న జనసేనా, టిడిపి నాయకులు

తనకల్లు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మండల కేంద్రంలోని తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల వద్ద సోమవారం మండల టిడిపి శ్రేణులు, జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా శాంతియు తంగా ధర్నా నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న ఎస్సై రాంభూపాల్ యాదవ్ తన సిబ్బందితో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలిం చడం అన్యాయమనీ, పోలీసుల వైఖరి తప్పన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ బీగం శంకర్, కన్వీనర్ రెడ్డిశేఖర్‌రెడ్డి, మండల కో కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర పసాద్, తెలుగుయువత అధ్యక్షులు కావడి ప్రవీణ్‌కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్ పిజి. మలి కార్జున, సోంపల్లి నాగభూషణ, జనసేన పార్టీ కొట్టి కుమార్, కెవి రమణ, మా జీ ఎంపిటిసి రమణయ్య, పులి మహేష్, మండల ఎస్టి సెల్ రాష్ట్ర నాయ కులు హరినాయక్, పెద్దపల్లి భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# రాక్షసపాలన నుండి విముక్తి కండి



టిడిపి నాయకులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు



ముదిగుబ్బలో బంద్‌ను పరిశీలిస్తున్న ఎస్‌పి

ముదిగుబ్బ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిర సనగా టిడిపి, జనసేన, సిపిఐ తలపెట్టిన రాష్ట్రబంద్‌లో భాగంగా సోమ వా రం అన్ని పార్టీల నాయకులు బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎక్కడికక్కడే తెలుగుదేశం, జనసేన, సిపిఐ నాయకులు రోడ్లపైకి రాకుండా హౌస్ అరెస్ట్ చేశారు. బంద్‌ను జిల్లా ఎస్‌పి అన్బురాజన్ పర్యవేక్షించారు. అయితే వందలాది మంది తెలుగుదేశం పార్టీ నాయకులు ర్యాలీగా బస్టాండ్ కూడలికి చేరుకుని బంద్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బస్టాండ్ కూడలిలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని రాక్షసపాలనను అంతమొందించే సమయం దగ్గర లో వుందని ప్రజలు ప్రతి ఒక్కరు మేలుకోవాల్సి న సమయం ఆసన్నమైందని నినాదాలు చేశారు. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ప్రభాకర్, మనో హర్, సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న కార్యకర్తలను సిఐలు యతేంద్ర, హేమంత్‌కుమార్‌లు పోలీ సుస్టేషన్‌కు తరలించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పోలీసులు జాగ్రత్త పడి కొంత మంది నాయకులు, కార్యకర్తలను హౌస్ అరెస్ట్ చేయగా నిరసన తెలుపుతున్న కార్యకర్తలను పోలీసుస్టేషన్‌కు తరలించి అనంతరం వారిని పూచికత్తుపై విడుదల చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

# త్యాగాలకు గుర్తుగా మేరా మట్టి మేరా దేశ్



సేకరించిన మట్టితో బిజేపి నాయకులు

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : భారతదేశ నిర్మాణంలో ప్రాణాలు అర్పించిన మహోన్నత వ్య క్తుల త్యాగాలకు గుర్తుగా మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమం అని బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి, అశ్వర్థ ప్పలు నాయకులు. సోమవారం స్థానిక అభయాంజనేయస్వామి ఆల యం వద్ద బిజేపి మండల అధ్యక్షుడు మేకల వెంకట రమణ, ఉపాధ్యక్షుడు నాగప్ప, మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, దళిత మోర్చా కిష్టప్ప, కిసాన్ మోర్చా రమణయ్య, సీనియర్ నాయకులు వీరాంజనేయులుతో పాటు పాల్గొని మట్టి నమూనాలను సేకరణ చేపట్టారు. అనంతరం వారు మాట్లా డుతూ నేటి నుంచి 15వ తేదీ వరకూ దేశ నలుమూలనుంచి మట్టిని సేకరి ంచి అమరవీరుల త్యాగాలకు గుర్తుగా ఢిల్లీలో పవిత్ర అమృతవాటిక నిర్మాణా నికి ఉపయోగిస్తారన్నారు. వారి త్యాగాలను చిరకాలం గుర్తుండేలా బిజేపి పార్టీ మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.

# అమడగూరులో బంద్ విజయవంతం



బస్టాండ్ సర్కిల్‌లో బంద్ నిర్వహిస్తున్న దృశ్యం

అమడగూరు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా సోమవారం మండలంలో తెలు గుదేశం పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్ విజయవంతమై ంది. మండల కేంద్రంలోని బస్టా ండ్ సర్కిల్‌లో టిడిపి నాయ కులు, కార్యకర్తలు బందులో పాల్గొని నిరస నలు తెలియచేశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ వెంకటనారాయణ టిడిపి నాయకులను అదుపులోకి తీసుకుని పోలీ సుస్టేష న్‌కు తరలించారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుతం 144 సెక్షన్ అమ లులో వుందని ఎటువంటి నిరసనలు, ధర్నాలు చేయరాదన్నారు. ప్రతి పార్టీ కార్యక ర్తలు సమన్వ యంతో వుండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ, మండల వడ్డెర సంఘం అధ్యక్షులు కృష్ణప్ప, మాజీ ఎంపిపి రామ చంద్ర, ఎస్‌సి సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్, సీనియర్ నాయకులు మలక రాజారెడ్డి, కడపల కృష్ణారెడ్డి, టైలర్ రామాంజులు, వాణిజ్య విభాగం కార్యదర్శి తిరుపాల్, వార్డు మెంబర్ దేవరాజ్, రామచంద్రారెడ్డి, జవకల ఆది, మాజీ డీలర్ శివ, బలకవారిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి, శివారెడ్డి, వెంకటరమణారెడ్డి, సప్తె రమేష్, జవకల ఉతప్ప, శంకర్‌నాయక్, ఒంటూరు ఆదినారాయణరెడ్డి, నంజప్ప, అంజి, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# వైకాపాకు పోయే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి

## - మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా



అత్తారుచాంద్‌బాషాను అరెస్టు చేసి బస్సులో తరలిస్తున్న పోలీసులు

కదిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ప్రజా స్వామ్య సమస్యలను గాలికి వదిలేసి నిరంతరం ప్రజల కోసం ఆలోచిస్తున్న ప్రజా నాయకుడు నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి రిమా ండ్‌కు తరలించడం దౌర్భాగ్యమని వైకాపాకు పోయే రోజులు దగ్గ ర్లోనే ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా వైకాపా సర్కారుపై నిప్పులు చెరిగారు. పార్టీ పిలుపు మేరకు బంద్ కార్యక్రమంలో భాగంగా రోడ్డుపైకి వచ్చి బైఠాయించడంతో పోలీసులు అక్కడకు చేరుకుని అత్తారుచాంద్‌బాషాను అరెస్టు చేసి యుపిఎస్ స్టేషన్‌కు బస్సులో తరలించారు. స్టేషన్‌లోనే తెలుగుదేశం పార్టీ నాయ కులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో అత్తారు మాట్లాడుతూ.. తెలుగు ప్రజల అభ్యున్నతికి పాల్పడిన చంద్రబాబుపై ఏ మాత్రం కనికరం లేకుండా ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు దౌర్భాగ్యంగా ఉందని విమర్శించారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం తగద న్నారు. అధికారం ఏ పార్టీకి శాశ్వితం కాదని ఈ విషయం గుర్తించుకుంటే మంచిదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న జనసైనికులకు ఇన్సూరెన్స్ కిట్ల పంపిణి



కిట్లను అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ఇన్‌చార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వ ర్యంలో క్రియాశీలక సభ్య త్వ నమోదు కిట్లను అందచ శారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పార్టీ కార్యకర్తలను దృష ్టిలో వుంచుకుని ప్రమాదబారిన పడిన జనసైనికుల కుటుంబాలకు భద్రత కల్పించాలని క్రియాశీలక సభ్యత్వాన్ని మొదలు పెట్టారన్నారు. ఇందులో భాగంగా తాడిపత్రి నియోజకవర్గానికి సంబంధించిన క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఇన్సూ రెన్స్ కిట్లను అందచేశారు. ఇన్సూ రెన్స్ కిట్లను జనసేన పార్టీ గుర్తు అయినటువంటి గాజు గ్లాస్ సభ్యుడి ఐడి కార్డు, పవన్ ఫోటోతో వున్న బ్యాగులను అందించారు. నియోజకవర్గం వ్యాప్తంగా దాదాపు 1200 మంది సభ్యత్వం తీసుకున్నట్లు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదుచేసి పార్టీ కోసం పనిచేసే వారికి బీమా సదుపాయాన్ని కల్పించి భరోసా ఇస్తామని ఆయన తెలియచ శారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి పట్టణ అధ్యక్షులు నరసింహచారి, నియో జకవర్గం నాయకులు కిరణ్‌కుమార్, గోపాల్, పట్టణ కార్యదర్శులు మణిక ంఠ, రసూల్, అయూబ్, కొండా శివ, యాడికి మండల కన్వీనర్ సునీల్ కుమార్, పెద్దవడుగూరు మండల కన్వీనర్ దూద్‌వలి, ఇతర జనసైనికులు పాల్గొన్నారు.

# నేడు ఉపాధి హామి సమావేశం



ఎంపిడిఒ వీర్రాజు

యల్లనూరు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు ఉపాధి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ వీర్రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా 17వ విడత సామాజిక తనిఖీ సమావేశం వుంటుందని ఈ సమా వేశానికి గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇజిఎస్ సిబ్బంది అందరూ హాజరు కావాలని తెలిపారు.

# తేదేపా నాయకుల రాస్తారోకో, అరెస్ట్



రోడ్డుపై బైటాయించిన తేదేపా నాయకులు

యాడికి,

సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలో సోమ వారం తేదేపా నాయకుల ఆధ్వ ర్యంలో రాస్తారోకో నిర్వహి ంచారు. మాజీ ముఖ్యమంత్రి న ారా చంద్రబాబునాయుడు అరెస్ట్ పట్ల యాడికి బస్టాండ్ సమీ పం లో రోడ్డుపై బైటాయించి రాసా ్తరోకో నిర్వహించారు. సమా చార ం తెలుసుకున్న ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తన సిబ్బందితో హుటావుటిన తరలి వచ్చి తేదేపా నాయకులను స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దడియాల ఆదినారాయణ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# దాడి ఘటనలో ఇరువురికి గాయాలు

యాడికి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని చందన గ్రామానికి రాజశేఖర్‌రెడ్డి సోమవారం తన పొలాన్ని దున్నుకుంటుండగా అతని చిన్నాన్న కుమారుడు రవికుమార్‌రెడ్డి, మనోజ్‌కుమార్‌రెడ్డి, వారి కుటుంబసభ్యులు కలిసి పొలం వద్దకు వచ్చి మా పొలంలో మీరెందుకు దున్నుతారంటూ రాజశేఖర్‌రెడ్డి బావ హనుమంతరెడ్డి, అతని భార్యపై దాడికి పాల్పడ్డారు. గాయాలు కాగా వారిని తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. గొడవ పడుతున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి వెళ్లి బాధితులను ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# యాడికి పాఠశాలలో ఉచిత కంటిపరీక్షలు



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి,

సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని 5వ నెంబర్ మండల పరిషత్ పాఠశాలలో సోమవారం తాడిపత్రి డివిజన్ జిపిఎంఒ మధుసూదన్‌రాజు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మంలో భాగంగా, జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. నలుగురు విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు అవసరమని గుర్తించామని, వారికి ఉచితంగా అందచేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.సర్వేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు షెక్షావలి, విద్యార్థులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సహకార బ్యాంకు కార్యాలయం ప్రారంభంలో పాల్గొన్న ఎమ్మెల్యే చైర్‌పర్సన్



సహకార బ్యాంకు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, బ్యాంకు చైర్‌పర్సన్

కదిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

పట్టణంలోని సైదాపురం ఆంజినేయస్వామి దేవస్థానం ఎదురుగా సహకార కేంద్ర బ్యాం కు ప్రారంభోత్సవ కార్యక్ర మంలో సోమవారం ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి సహకార బ్యాంకు చైర్‌పర్స న్ లిఖితలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతన్నలకు సహకార కేంద్ర బ్యాంకు మంచి సేవలు అందిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారని తెలిపారు. ఈ బ్యాంకు ద్వారా రైతులకు తక్కువ వడ్డీతో బ్యాంకు రుణాలు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైదాపురం సహకార బ్యాంకు అధ్యక్షులు ఆంజినేయులు యాదవ్, అధికారులు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

యాడికి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని చిన్నవేపమాను వీధిలో నివాసం వుంటున్న బెస్త నాగార్జున (35) అనే వ్యక్తి బేల్దారి పనిచేస్తూ జీవనం సాగించేవాడు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు వున్నారు. భార్య పొలం పనికి వెళ్లగా నాగార్జున కొన్ని రోజుల నుండి చెయ్యికి గాయమైందని ఇంటి వద్ద వుంటూ ఇంటిలో వున్న హుక్కికి చీరతో ఉరి వేసుకుని వుండడంతో ఇంటి బయట ఆడుకుంటున్న పిల్లలు తండ్రి తలుపు ఎంతసేపటికి తీయకపోవడంతో చుట్టుపక్కల వారికి తెలపడంతో అందరి సహాయంతో లోపలికి వెళ్లి చూడగా హుక్కికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటనపై ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

# శివాలయంలో శ్రావణమాసం పూజలు



శ్రీబుగ్గరామ లింగే శ్వరస్వామిని ప్రత్యేకంగా అలంక రించిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, సెప్టెం బర్ 11 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామ లింగే శ్వరస్వామి ఆలయంలో సోమ వారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. శ్రావణమాసం చివరి సోమవారం పురస్కరిం చుకుని ఉదయం స్వామి వారికి అర్చకులు చంద్ర శేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృ ష్ణశర్మలు పంచా మృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు కుంకుమార్చనలు తది తర పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని వివిధ రకాల పూలమా లలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజన ేయస్వామికి, నవగ్రహాలకు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మ వారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

# టిడిపి ఆధ్వర్యంలో యల్లనూరులో బంద్ ప్రశాంతం



బంద్ చేయిస్తున్న టిడిపి నాయకులు



బంద్‌లో పాల్గొన్న టిడిపి నాయకులు

యల్లనూరు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడు అరెస్ట్‌కు నిరసనగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా సోమవారం మండల కేంద్రంలో టిడిపి నాయకులు బంద్ చేపట్టారు. ముందుగా మెయిన్‌రోడ్డులో దుకాణాలను బంద్ చేయిం చారు. చంద్రబాబునాయుడును వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా రైతు ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ నాయుడు, మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు, జిల్లా కార్యదర్శి నరేంద్రనాయుడు, టిడిపి నాయకులు శ్రీనివాసులరెడ్డి, రత్నమయ్య, భార్గవ నాయుడు, సంజీవరాయుడు, శరత్‌కుమార్‌నాయుడు, విరభూషణ్, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఫౌండేషన్ సభ్యుల సేవలు



అంత్యక్రియల్లో పాల్గొన్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు

యాడికి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని రాయలచె రువు గ్రామంలో నివసిస్తున్న బడిగించల భాస్కర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్‌ని అంత్యక్రియలు చేయాలని కోరారు. సమాచారం అందుకున్న ఫౌండేషన్ అధ్యక్షులు బండారు బాలకృష్ణ సభ్యులకు విషయం తెలియచేసి యాడికి నుండి రాయలచెరువు గ్రామానికి వెళ్లి సాంప్రదాయబద్ధంగా బడిగించల భాస్కర్ అంత్యక్రియలు పూర్తి చ చేశారు. దీంతో ఫౌండేషన్ సభ్యుల సేవలను పలువురు కొనియా డారు. ఈ కార్య క్ర మంలో బండారు బాలకృష్ణ, ఆలూరు చంద్రశేఖర్‌రెడ్డి, చింతా నరసింహ, చందగాని ద్రువనారాయణ, జొన్నల వెంకటేష్, మెటికల చెన్నయ్య, బడిగించల వేణు, రామమోహన్, చంద్రశేఖర్, మాధవ లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఫించన్లు పంపిణీ



ఫించన్ అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్,

సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీకన్యకాప రమేశ్వరిదేవి ఆలయంలో సోమ వారం వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య పేద మహిళలకు ఫిం చన్లు పంపిణీ చేశారు. నిరుపేద ఆర్యవైశ్యులకు తమ వంతు సహాయసహకారాలు అందిం చాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్ర మాన్ని తలపెట్టినట్లు వాసవిక్లబ్ వారు తెలియచేశారు. గత కొన్ని నెలలుగా ఫించన్ అందచేయడం జరుగుతోందని వారు తెలియచే శారు. ఈ కార్యక్ర మంలో వాసవిక్లబ్ ఇంటర్‌నేషనల్ ఉపాధ్యక్షులు మల్టిపుల్ భూమా సూర్యనా రాయణ, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కందూరి సుబ్బరా మ య్య, రీజియన్ చైర్మన్ కుప్పం సత్యనారాయణ, హరికృష్ణ, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల గొంతును నొక్కేయడమే వైకాపా లక్ష్యం

## - సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్



పోలీస్ స్టేషన్‌లో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

కదిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ప్రతిపక్షాల గొంతును నొక్కే యడమే వైకాపా లక్ష్యమని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ఆరోపించారు. చంద్ర బాబుకు మద్దతుగా సోమవారం పట్టణంలో బంద్ కార్యక్రమంలో ఆయన పాల్గొని రోడ్డుపై బైఠా యించారు. వైకాపా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై నినాదాలు చేశారు. అక్కడకు చేరుకున్న పోలీసు లు అరెస్టు చేసి టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా మీడి యాతో వేమయ్య యాదవ్ మాట్లా డుతూ.. రాష్ట్రంలో అరాచక, దోపిడి పాల న కొనసాగుతోందని ఆరోపిం చా రు. బాధ్యత గల వ్యక్తి నారా చంద్రబా బునాయుడు అని అలాంటి వ్యక్తిపై అక్రమ కేసులు బనాయించడం తగద న్నారు. ప్రజలు అన్ని గమని స్తున్నారని, వచ్చే రోజుల్లో వైకాపా పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

